క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన ఎంఈఓ ప్రసాద్


ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని కలిసిన దెందులూరు ఎంఈఓ ఏవీఎన్‌వీ ప్రసాద్

దెందులూరు: మండలంలో విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేస్తానని దెందులూరు నూతన ఎంఈఓ ఏవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతిపై ఎంఈఓ–1గా దెందులూరు మండలానికి వచ్చినట్టు ఆయన తెలిపారు. విద్యాశాఖాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఎంఈఓకు సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్‌ఎంపీపీ వేమూరిజితేంద్ర, ఉన్నారు.

ఎంపీ శ్రీధర్‌ను కలిసిన జెడ్పీ చైర్ పర్సన్


కోటగిరి శ్రీధర్‌ను కలిసిన జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ, తొత్తడి వేదకుమారి

దెందులూరు: విజయవాడ కనకదుర్గమ్మ ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని అమ్మవారి బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి మంగళవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. విజయవాడ అమ్మవారి దర్శనానికి రావాల్సిందిగా ఆలయ ట్రస్టు బోర్డు తరపున ఆమె ఆహ్వానించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ ఎంపీ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జెడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

పెదవేగి : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా వలంటీర్లు వ్యవహరించడం ఎంతో గొప్ప విషయమని పెదవేగి ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ అన్నారు. పెదవేగి మండల పరిధిలో ఖాళీగా ఉన్న 5 వలంటీర్ పోస్టులకు ఎంపీడీఓ మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కూచింపూడి, రాట్నాలకుంట, విజయరాయి, దుగ్గిరాల గ్రామాలకు సంబంధించి 5 వలంటీర్ పోస్టులకు 8 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీఓ తెలిపారు. మండల పరిషత్ ఏఓ కేవీ జాన్సన్, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుడు ఆదర్శనీయుడు

భీమడోలు: స్వామి వివేకానందు ఆదర్శనీయుడని, ఆయన బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. భీమడోలులో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు, వైసీపీ నేత సుతాపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానందుని వర్ధంతిని పురస్కరించుకుని పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, సొసైటీ డైరెక్టర్ భాస్కరరావు, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, రిటైర్డ్ హెచ్‌ఎం తుమ్మల ఉమామహేశ్వరరావు, పెద్దలు ఈడే సత్యనారాయణ, యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు, అల్లూరి సీతారామరాజు జయంతిని, స్వామి వివేకానందుని వర్ధంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

వలంటీర్లకు స్టార్‌టెక్ పరికరాలు అందజేత

గణపవరం: ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న వలంటీర్లకు ఉపయోగపడే విధంగా ఓదాత స్టార్‌టెక్ పరికరాలను అందజేశారు. గణపవరం మండలం సరిపల్లె గ్రామానికి చెందిన హోమియో వైద్యుడు దేవరకొండ సుబ్రహ్మణ్యశాస్త్రి గ్రామంలోని వలంటీర్లకు వీటిని అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు చనుమూరి శివ చేతులమీదుగా గ్రామ కార్యదర్శి డైబాల రామాంజనేయులుకు వీటిని అందజేశారు.

పరిశుభ్రతతోనే డెంగీ వ్యాధి నివారణ

గణపవరం: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ వ్యాధికి దూరంగా ఉండవచ్చునని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారి కె.ప్రియాంక అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర పీహెచ్‌సీ పరిధిలో డెంగీ నివారణ మాసోత్సవాల సందర్భంగా అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఆరోగ్యసహాయకుడు నామాలరాజు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డెంగీ నివారణకు సహకరించండి

పెదపాడు: డెంగీ నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని పెదపాడు పీహెచ్‌సీ వైద్యుడు చక్రధర్ అన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లతో కలిసి మంగళవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

అర్హులకు పథకాలు అందించేందుకే 'జగనన్న సురక్ష'


మండలపర్రులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


ఆగడాలలంకలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడయే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం మండలపర్రులో నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ఉండి ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకం అందని వారు ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుని తక్షణం లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష మండల బాధ్యులు, వ్యవసాయశాఖ జేడీ రామకృష్ణ, జెడ్పీటీసీ కోడే కాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ దెందుకూరి సూర్యకాంతం త్రిమూర్తులు, ఎంపీటీసీ ముదునూరు త్రివేణి, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్ గ్రామపార్టీ అధ్యక్షుడు గాదే నాగేశ్వరరావు, బత్రాజు ప్రసాదులు, వైసీపీ నేతలు ముదునూరి రామకృష్ణంరాజు, ఇందుకూరి సూర్యనారాయణరాజు తదితరులున్నారు.

అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి

భీమడోలు: ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ అందించడమే జగనన్న సురక్ష పథకం సంకల్పమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆగడాలలంకలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి సర్పంచ్ భలే రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వాసుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్షలో దరఖాస్తుదారులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను వారి ఇంటి వద్దకే అందజేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందన్నారు. ఎంపీపీ కనమాల రామయ్య మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.22కోట్ల వ్యయంతో తాగునీటి ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు వాసుబాబు చేసిన కృషిని కొల్లేరు వాసులు మరవలేరన్నారు. అనంతరం 255 మందికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా అందించారు. 50 మొక్కలను నాటారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో మంగారావు, మండల ప్రత్యేకాధికారి, సర్పంచ్ భలే రాంబాబు, డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం .ఇందిరాగాంధీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భలే నాగలక్ష్మి, నాయకులు జల్లూరి అభిమన్యు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఈవోఆర్‌డీ ముత్తయ్య, నాయకులు సైదు గోపాలకృష్ణ, సచివాలయ కన్వీనర్లు విజయకొండలు, భలే విష్ణునారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు మరింత చేరువ

గణపవరం: గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా సీఎం వైఎస్ జగన్ పరిపాలనను ప్రజల చెంతకు తీసుకువచ్చారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలంలో ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన గణపవరం–1, సరిపల్లె గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన క్యాంపులలో పాల్గొని కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. జూలై 1నుంచి జూలై 31 వరకూ అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో అధికారుల ప్రత్యేక బృందాలు ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు, పథకాల పొందడంలో కలుగుతున్న అవరోధాలు తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన సర్టిఫికెట్లను దరఖాస్తుదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, మండల ఉపాధ్యక్షురాలు సలాది దుర్గారత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు బత్తి సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు మూర అలంకారం, చనుమూరి దుర్గాభవాని, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మిలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, తెనాలి సునీల్, రొంగల శ్రీను, చనుమూరి శివ, కుంకుపూడి వెంకటేశ్వరరావు, చనుమూరి పోతరాజు, బుద్ధారపు పుల్లయ్య, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకులో రైతులకు విస్తృత సేవలు

దెందులూరు: కొవ్వలి యూనియన్ బ్యాంకు అందిస్తున్న రుణాలను, విస్తృత సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. మంగళవారం కొవ్వలి యూనియన్ బ్యాంకులో బ్రాంచి మేనేజర్ ఎస్. పోలావతి అధ్యక్షతన యూనియన్ బ్యాంక్ కిసాన్ మేళా రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. రీజనల్ ఆఫీస్ డిప్యూటీ హెడ్ డీ. రామ్మోహనరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధికోసం యూనియన్ బ్యాంకు విభిన్న పథకాలు అందిస్తున్నామన్నారు. బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ తలారి రామకృష్ణ, డ్వాక్రా సీఈఓ, రైతులు ఉన్నారు.

7న విజయవాడలో మాదిగల జనజాగృతి సభ

పెదపాడు: ఈనెల 7న విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే మాదిగల జనజాగృతి సభను విజయవంతం చేయాలని ఆ సామాజిక వర్గ నేతలు పిలుపు నిచ్చారు. మంగళవారం పెదపాడు మండలంలోని వసంతవాడ కమ్యూనిటీ హాల్‌లో యందం నాగరాజు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ పలివేలు చంటి, ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గొట్టేటి స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గొట్టేటి స్టాలిన్ మాట్లాడుతూ మాదిగ ఉద్యమకారులపై ఉన్న కేసులు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మానికొండ పరిశోధం, కోకటి శ్రీను, ఇంటూరి బాబు, కందికంటి రమేష్, గొల్లపల్లి మోషే, కలపాల దుర్గారావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన


ఉంగుటూరు కోనేరుపేటలో ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- 175వ రోజుకు చేరుకున్న గడపగడపకు మన ప్రభుత్వం

ఉంగుటూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరులో 175వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం స్థానిక చల్లాలమ్మ గుడి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెత్తందార్ల పక్షాన పనిచేస్తుందని, జగన్ ప్రభుత్వం పేద, బడుగు వర్గాల పక్షాన పనిచేస్తుందని వివరించారు. ఏ పథకంలో ఎంతమందికి లబ్ధిచేకూరింది, ఇందుకు ఎన్ని కోట్లు పంపిణీ చేశారో వివరించారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ పథకాలు లబ్ధి అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. 99శాతం ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చారని అన్నారు. 20 రకాల సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.20 లక్షల కోట్లు నాలుగేళ్లలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. పేదలకు ఇంత గొప్పగా న్యాయం జరుగుతుంటే ఒక ఆయన పాదయాత్ర, మరో నాయకుడు బస్సు యాత్ర, ఇంకో నాయకుడు వారాహి యాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారని అని విమర్శించారు. ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలు గ్రహించాలని కోరారు. పేదల పక్షాన నిలబడిన సీఎం జగన్‌ను మరోసారి గెలిపించాలని వాసుబాబు కోరారు.ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ మరడా మంగారావు, వైసీపీ వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, వైసీపీ సచివాలయాల మండలాధ్యక్షులు ఉంగుటూరు–1 ఎంపీటీసీ పెనుగొండ బాలకృష్ణ, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఎంపీటీసీ –2 సందక రాంబాబు, వైసీపీ మహిళా విభాగం అధ్యక్షులు మందా జయలక్ష్మి తదితరులు పలు అంశాలు వివరించారు. సభకు ముందు కోనేరుపేటలో ఎమ్మెల్యే వాసుబాబు నాయకులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధి ఏమేరకు చేకూరిందో వివరించారు. డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పేదలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం


కళింగపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ప్రతి ఒక్కరికీ జవాబుదారీతనంతో పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరి మద్దతు ఉందని వారన్నారు. మంగళవారం కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. తొలుత కొవ్వలి కళింగపేటలో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, రూ.10లక్షలతో నిర్మించనున్న బోరు, పైపులైన్‌కు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామగ్రామాన నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల పాలిట పెన్నిధిగా సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వారి గుండెల్లో నిలిచారన్నారు. రోడ్లు, డ్రెయిన్లు, ఇళ్ల స్థలాలు, వీధిలైట్లు, ఉపాధి, ఇతర సమస్యలపై వినతులను ఎమ్మెల్యేకు అందించారు. సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖాధికారులకు ఆయన సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలను స్థానిక నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పీవీ రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాద్, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

అల్లూరి పోరాటం యువతకు స్ఫూర్తి


బొమ్మిడిలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


గణపవరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉంగుటూరు: గిరిజనులతో మమేకమై వారిని స్వాతంత్ర్య పోరాటంవైపు మళ్లించిన గొప్పయోదుడు అల్లూరి సీతారామరాజు అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం బొమ్మిడిలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని వాసుబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వాసుబాబు మాట్లాడుతూ అల్లూరి పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు, సొసైటీ చైర్మన్లు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మేడవరపు మోహన్, సర్పంచి మద్దాల రాధారాణి, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు వేంకటేశ్వరరావు, మద్దాల త్రిమూర్తులు, మాజీ జెడ్పీటీసీ కాటి కిరణ్, నాయకులు పి. శ్రీనివాసరాజు, సాగి రాజు జానికి రామరాజు, అడపాశ్రీను పాల్గొన్నారు.

ఉప్పాకపాడు పాఠశాలలో..

గణపవరం: అల్లూరి సీతారామరాజు త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నడింపల్లి సోమరాజు అన్నారు. మంగళవారం గణపవరం మండలంలోని పలు గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. జగన్నాథపురంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గణపవరం మారెమ్మ గుడి సెంట ర్‌లో, అర్ధవరం, పిప్ప ర, కాశిపాడు, జల్లికాకినాడ, కేశవరం తదితర గ్రామాల్లో అల్లూ రి జయంతిని ఘనంగా నిర్వహించారు. వేగేశ్న సుబ్బరాజు, ఆర్‌వీఎస్‌రాజు, వేగే శ్న ప్రసాదరాజు, వేగే శ్న శ్రీనివాసరాజు, కఠారి రంగరాజు, ఆర్.పుల్లంరాజు, బిజెపి నాయకులు కొయ్యా వెంకటసుబ్బారావు, ఇంటి చంటి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

గణపవరం మండలం కాశిపాడులో క్షత్రియ సేవాసమితి, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ కె.నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు జంపన పద్మావతి రమేష్‌రాజు, గాదిరాజు బాలు, వేగేశ్న సూర్పరాజు, వేగేశ్న గాంధీరాజు, నడింపల్లి సుధ, ఏఆర్‌కే పరమేశ్వర్లు పాల్గొన్నారు. ఎండీ జనరల్ జీవన్‌రవితేజ తదితరులు వైద్యసేవలు అందించారు.

జగనన్న సురక్షతో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ


ధ్రువీకరణ పత్రం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు : పేదలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని ఇంటి ముందుకు తీసుకువచ్చారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొని ప్రసంగించారు. జగనన్న సురక్ష పథకం లక్ష్యాల సాధనకు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కృషి చేయాలని సూచించారు. ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ సత్యవోలులో త్వరలో సబ్‌స్టేషన్ నిర్మిస్తామని చెప్పారు. ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి. ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, ఎస్‌కే పల్లి సర్పంచ్ చేపేని రంగారావు, వైకుంఠపు ధనంజయ్, సొంగల మహేశ్వరరావు, ఘంగా రామ్మోహనరావు, పెంకి శ్రీనివాసరావు, తహసీల్దార్ జి విజయకుమార్‌రాజు, ఎంపీడీవో నిర్మలజ్యోతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా


భీమడోలులో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


కైకరంలో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, యువకులు

భీమడోలు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు సంత మార్కెట్ వద్ద కాపు సంక్షేమ సేన, రంగా, రాధా యూత్, అభిమాన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో దివంగత వంగవీటి మోహనరంగా 76వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తొలుత ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కేక్‌ను కట్ చేసి అన్నసమారాధనను ప్రారంభించారు. అనంతరం వంగవీటి మోహనరంగా తనయుడు వంగవీటి రాధా భీమడోలులో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల్పించారు. గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు యర్రంశెట్టి ఏడుకొండలు, ప్రత్తి మదన్, నాయకులు రామిశెట్టి శ్రీను, వర్ధినీడి సత్యసాయి, అభిమానులు, యువకులు పాల్గొన్నారు. పూళ్లలో వంగవీటి మోహనరంగా యూత్, కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వంగవీటి మోహనరంగా జయంతిని ఘనంగా నిర్వహించారు. భీమడోలు ఏఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకట కృష్ణారావు కేక్ కట్ చేసారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామగ్రామాన వంగవీటి రంగా జయంత్యుత్సవం

దెందులూరు: మండలంలో గ్రామగ్రామాన దివంగత వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాలాయగూడెంలో కాపు సంఘం, కాపు యువత, గ్రామస్తుల ఆధ్వర్యంలో దివంగత వంగవీటి మోహనరంగా జయంతిని ఘనంగా నిర్వహించారు.రంగా చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం, బొమ్మిడి గ్రామాలలో రంగవిగ్రహాలు వద్ద జయంతులు జరిపారు. బొమ్మిడిలో ఎమ్మెల్యే వాసుబాబు రంగవిగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వాసుబాబుతో పాటు ఆగ్రామ మాజీ సర్పంచి నక్కసాయి, సర్పంచి మద్దాల రాదా రాణి, ఎంపిపిగంట శ్రీలక్ష్మి, జడ్పిటిసి కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి మండల కన్వినర్ మరడ మంగరావు, సొసైటి అధ్యక్షుడుపాపారావు బాబ్జి.పలువురు రంగ అభిమానులు పాల్గొన్నారు. కైకరంలో రంగ యువసేన ఆధ్వర్యంలో జయంతి జరిపారు. ఈకార్యక్రమంలో వైసిపి పంచాయితీరాజ్ జిల్లా అధ్యక్షులు పుప్పాలగోపి, సొసైటి మాజీ అధ్యక్షుడు శానం బాబ్జి, ఉపసర్పంచి మట్టామురళి, జిల్లానాయుడు, రంగయువసేన సభ్యులు పాల్గొన్నారు.